# ప్రతిమ ★

రచన :
శ్రీ పి. ఎస్. రవీంద్ర.

"అయ్యగారు మిమ్మల్ని పిలుస్తున్నారండి!" అన్నాడు ప్యూన్. ఫైల్ చూస్తున్న ప్రతిమ తలెత్తి చూసింది ప్యూన్ వైపు. ఫైలు మూసి ఆఫీసర్ గది వైపు నడిచింది.

ప్రతిమ ఇరువది శిశిరాలను చూసింది. ఈ కాలంలో తన పేరు ప్రక్కన రెండక్షరాల డిగ్రీని సంపాదించింది.

ప్రతిమ పెదవులు లేత గులాబీలు, మీనా లాంటి కళ్ళు, బంగారపు ఛాయ. ఆమెను చూడగానే అందరూ ఆకర్షితులవుతారు. ఒక్క మాటలో చెప్పాలంటే బాపు బొమ్మలాగుంటుంది.

డోర్ తెరిచి ఆఫీసర్ గదిలోకి నడిచింది ప్రతిమ.

"ఎందుకో పిలిచారట" నమ్రతగా అంది ప్రతిమ.

"ఏం లేదు-వూరికే, ప్లీజ్ సిడౌన్" అన్నాడు ఆఫీసర్.

ప్రతిమ ఆశ్చర్యపోయింది. ఎప్పుడూ ఇలా తనను కూర్చోమన లేదు. ఈ రోజు ఇలా అంటున్నాడేమిటి! అనుకుంది ప్రతిమ.

"కూర్చోండి" మళ్ళీ అన్నాడు ఆఫీసర్.

ప్రతిమ బాగుండదని కూర్చుంది.

"మీ కాన్ఫిడెన్సియల్ రిపోర్ట్‌లో ఏం వ్రాయమన్నారు?" అన్నాడు ఆఫీసర్ హుందాగా.

"నేనేం చెప్పాలిసార్!" అంది ప్రతిమ.

"చాల సిన్సియర్‌గా వర్క్ చేస్తారని వ్రాస్తే మీకు త్వరలోనే ప్రమోషన్ వస్తుంది" అన్నాడు ఆఫీసర్.

"అవునండి"

"నేను అలా వ్రాయాలంటే, మీరు నాకొక సహాయం చెయ్యాలి, ఏమిటంటే - ఒక్కసారి మీరు నాదానిగా కావలసి వుంటుంది అంతే!" అన్నాడు కోరికగా ఆమె వైపు చూస్తూ.

ప్రతిమ అలాగే కూర్చుండిపోయింది. శరీరమంతా ముచ్చెమటలు పోశాయి. నిల్చుండి వుంటే క్రింద పడిపోయేదేమో. ఏం మాట్లాడాలో అర్థంకాక అలాగే కూర్చుంది.

"పర్వాలేదు రేపటి వరకు ఆలోచించుకోండి" అన్నాడు ఆఫీసర్. ప్రతిమ ఏం మాట్లాడకుండా బయటకు వచ్చేసింది. ప్యూన్‌తో లీవ్ లెటర్ పంపించి ఆఫీస్ నుండి బయటకు వచ్చేసింది. ఇంటివైపుగా నడక ప్రారంభించింది.

ప్రతిమ నాన్నగారు చనిపోయి నాలుగు సంవత్సరాలు అవుతుంది. తను ఉద్యోగంలోకి వచ్చికూడ నాలుగు సంవత్సరాలు అవుతుంది. ప్రతిమే పెద్దదిక్కు వాళ్ళ ఇంటికి. ప్రతిమ తరువాత తమ్ముడు యం.బి.బి.యస్. మూడో


వచ్చే నెల నుంచి "కథాంజలి"లో

శ్రీమతి గుత్తుర్తి ఈశ్వరీ సోమేశ్ గారి

## తెగని తీగలు

చక్కని సీరియల్ కథ ప్రారంభవతుంది.

మీ ప్రతులకు త్వరపడండి.

సంవత్సరంలో ఉన్నాడు. ఆ తరువాత చెల్లె ఇంటర్ చదువుతుంది. ఇంకొక తమ్ముడు స్కూలు ఫైనల్లో వున్నాడు. ఇంతే కాక అమ్మ, నానమ్మ వున్నారు. వీళ్ళంతా ప్రతిమ సంపాదనపై ఆధారపడి యున్నారు. ప్రతిమ సంపాదనతో, వాళ్ళ నాన్న పెన్షన్ తో సంసారం సాఫీగా సాగుతుంది.

ప్రతిమ మెల్లిగా నడుస్తుంది, కాని ఆమె మనస్సులో ఆలోచన్లు చాల వేగంగా పరుగులు తీస్తున్నాయి. వాడు ఇలాంటి నీచపు కోరిక కోరతాడా? వాన్ని, వాన్ని ఏదో చేయాలి, ఏం చెయ్యగలదు తను.

తనకు త్వరగా ప్రమోషన్ వస్తే సంసారం ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా సాఫీగా సాగుతుంది. ఈ సంవత్సరంతో చెల్లి కాలేజీకి, తమ్ముడు జూనియర్ కాలేజి చదువుకు వస్తారు, ఖర్చులు చాల పెరిగిపోతాయి, తనకు ప్రమోషన్ వస్తే సంసారం చాల యీజీగా గడచిపోతుంది.

ఇంకా మూడు సంవత్సరాలు ఎలాగో గడిపేస్తే తమ్ముడు డాక్టర్ అవుతాడు అప్పుడు ఎలాఅయినా పర్వాలేదు.

ఆ ఆఫీసర్ క్రింద పనిచేయడం కూడ దండుగ ఆ ఉద్యోగానికి రిజైన్ చెయ్యడం బెస్ట్. రిజైన్ చేస్తే మళ్ళీ ఉద్యోగం దొరుకుతుందా? దొరకదు. మరిఎలా? ఎలాగైనా ఆ ఆఫీసర్ పై కక్ష తీర్చుకోవాలి ఎలా? ఎలా?


ఇల్లు రావడంతో ఆలోచనలుకు వీడ్కోలు చెప్పి ఇంట్లోకి నడిచింది ప్రతిమ. ఇంట్లో ప్రతిమ తల్లి పార్వతమ్మ తప్ప ఎవరూ లేరు.

"చాల త్వరగా వచ్చేశావేమే?" ఆదుర్దాగా ప్రశ్నించింది ప్రతిమ వాళ్ళ అమ్మ పార్వతమ్మ.

"ఏం లేదమ్మా తలనొప్పి విపరీతంగా వుంటేనూ అందుకే వచ్చేశానమ్మా" అంది ప్రతిమ.

"మరి మాత్ర వేసుకున్నావా? టి చెయ్యనా?" అంది పార్వతమ్మ.

వేసుకున్నా నంటూ ప్రక్కరూంలోకి నడిచింది, అలాగే వచ్చి మంచంలో పడుకుంది.



★

ఉమాలక్ష్మి కంబైన్స్ వారి "విచిత్ర జీవితం" చిత్రంలో ఎ. నాగేశ్వరరావు - జయసుధ.

★

కాని-

ఆమె మనస్సులో ఎన్నో ఆలోచన్లు.

ఆఫీసర్‌పై కక్ష తీర్చుకోవాలి ఎలా? ఎలా?

అలా అరగంట గడిచింది.

ఏదో ఆలోచన తళుక్కున మెరిసింది.

వెంటనే లేచి ఆమె స్నేహితురాలైన కరుణ ఇటింకి బయలేరింది ప్రతిమ.

♦ ♦ ♦

తెల్లవారింది.

ప్రతిమ యథాప్రకారంగా ఆఫీసుకు వచ్చింది. ఈ రోజు ఆమె ఒక బృహత్తర కార్యం చెయ్యబోతుంది. ఫైల్ చూడటం ప్రారంభించింది.

"మిమ్మల్ని అయ్యగారు రమ్మంటున్నారు" అన్నాడు ప్యూన్. వెంటనే ఫైల్ చూడ్డం ఆపి, తనవ్యానిటీ బ్యాగు తీసుకుని ఆఫీసర్ గదిలోకి నడిచింది ప్రతిమ.

"కూర్చోండి" అన్నాడు ఆఫీసర్.

ప్రతిమ కూర్చుంది.

"ఏం నిశ్చయించుకున్నారు ఒక్క రోజు నాదానివిగా మారతారా? ఈ రోజు మా వాళ్ళంతా ఊరెళ్ళారు, ఈ రాత్రికి నా దానివయ్యావంటే నీ కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్‌లో బాగా వ్రాస్తాను నీకు తొందరగా ప్రమోషన్ వస్తుంది. నాదానివి కాకపోయ్యావంటే... అర్థం అయిందనుకుంటాను" అన్నాడు ఆఫీసర్.

"సరే! మీ ఇష్టం" నవ్వుతూ అంది ప్రతిమ.

"నాకు తెలుసు ప్రతిమా! మొదట చాల మంది ఇలాగే అంటారు తర్వాత లొంగి పోతారు. ప్రస్తుతానికి ఒక్క ముద్దు ఇవ్వు ప్రతిమా!" అని చేయి పట్టుకున్నాడు.

"వద్దు అప్పటికే అన్నాను" అని చెయ్యి విడిపించుకుని బయటకు వచ్చింది ప్రతిమ.

వారం రోజులు గడిచాయి.

ప్రతిమకు ప్రమోషనొచ్చింది.

ప్రతిమ ఆఫీసర్‌కు లొంగి పోలేదు.

ఆరోజు ఆఫీసర్‌తో మాట్లాడిన మాటలన్నీ టేప్ చేసింది. ఆ టేప్‌ను పై ఆఫీసర్లకు పంపింది.

అందుకని ఆ ఆఫీసర్ సస్పెండ్ అయ్యాడు.

ప్రతిమకు ప్రమోషనొచ్చింది.

★

## సుభాషితాలు

కార్యసిద్ధిని కోరి త్రికరణశుద్ధిగా పనిచేయు వారి కార్యము లెపుడు ఒక నియమిత క్రమమును అనుసరించి వుండును.

—టాల్‌స్టాయ్.

నేను చెడ్డవానిని వెదుకుచు బయలు దేరగా ఈ ప్రపంచంలో నాకెవడునూ చెడ్డవాడు దొరుకలేదు. తుదకు ఆత్మపరీక్ష చేసికొనగ నాకంటే చెడ్డవాడు ఎవడునూ కనపడలేదు.

—కబీరు.

ఎవరు తమస్వార్థమును గూర్చి ఆలోచించు చుందురో వారు తప్పక పతనం చెందుదురు.

—గాంధీజీ.

మనము మన అవసరములను ఎంత తగ్గించుకొన్న దైవసాన్నిధ్యమునకు అంత చేరవగుదుము.

—సోక్రటీసు.

ఎన్నటికీ ముగించలేనపుడు ఆరంభించక పోవుటయే మంచిది.

—ఫెర్రర్.

అనుసరించమని 20 నీతులు ఇతరులకు బోధించుట సులభము. కానీ ఆ బోధించిన వాటిలో తాను ఒక్కటి ఆచరించుట కష్టము.

—షేక్స్‌ఫియర్.

(సేకరణ :-ఋషి, శ్రీకోరా.)